# పత్రికా ప్రకటన

నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఎంపిక కాబడి గత సంవత్సరాలలో ఆధార్ లో వివరములు సరిపోలని కారణంగా ఆధార్ తో కాకుండా బ్యాంక్ పాస్ బుక్ వివరాలు నమోదు చేయుట ద్వారా కొందరు విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో నమోదు చేసుకున్నారు. ఈ సంవత్సరం నుండి ఆధార్ తప్పనిసరి చేయడం వల్ల ఇటువంటి విద్యార్థులు ఈ సంవత్సరం రెన్యువల్ చేసుకొనుటకు వీలు కాలేదు. ఇటువంటి విద్యార్థుల జాబితా సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయమునకు పంపడం జరిగినది. కావున ఈ సంవత్సరం గవర్నమెంట్ మరియు ఎయిడెడ్ విద్యాలయాల్లో పదవ తరగతి లేదా ఇంటర్ చదువుతూ ఆధార్ mismatch కారణంగా ఈ సంవత్సరం రెన్యువల్ చేసుకొనని విద్యార్థులు వెంటనే సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయమును సంప్రదించి 13-03-2024 లోపు స్టడీ సర్టిఫికేట్, బ్యాంక్ పాస్ బుక్ మరియు పోర్టల్ అప్లికేషన్ జిరాక్స్ కాపీలను అందజేయవలెనని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల సంచాలకులు శ్రీ డి. దేవానంద రెడ్డి గారు తెలియజేశారు.

సంచాలకులు

ప్రభుత్వ పరీక్షల కార్యాలయం

11/3/24